# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష

**వెల్దండ, వుదయం**

మద్యం త్రాగి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష 600 జరిమానా విధించిన సంఘటన మండలం లో చోటు చేసుకుంది. శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ముందు పోలీసు ఇన్స్పెక్టర్ విధుల్లో భాగంగా వాహనాలు తనిఖీ చేయుచుండగా, మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన గోరటి శివ శంకర్ అను వ్యక్తి మద్యం సేవించి వాహనము నడుపుతూ రాగా అతనిని వెల్దండ పోలీసు వారు పరిశీలించగా అతను డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో దొరికినాడు. ఆ వ్యక్తిని బుధవారం కల్వకుర్తి కోర్టు నందు ప్రవేశపెట్టగా గౌరవ జడ్జి జాద కావ్య అతనికి 2 రోజులు సాధారణ జైలు శిక్ష మరియు 600 రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా
## 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తెలుగు మధు

**గద్వాల, వుదయం**



జిల్లా కాంగ్రెస్ పార్టీ గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి 7వ వార్డు తెలుగు మధు 7వ వార్డ్ నుండి మునిసిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు ఈ సందర్భంగా తెలుగు మధుమాట్లాడుతూ 7వ వార్డు ప్రజలు ఓటర్ మహాశయులు ఒక్క అవకాశం ఇచ్చి కౌన్సిలర్ గా నన్ను గెలిపిస్తే 7వవార్డులో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు పెన్షన్లు ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు వార్డు ప్రజలకు అందేలా చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని 7వ వార్డు అభ్యర్థి తెలుగు మధు ఓటర్లను అభ్యర్థించారు అభివృద్ధి చేసి చూపిస్తానని మురికి కాల్వలు డ్రైనేజీలు సిసి రోడ్లు మంచినీటి సౌకర్యాలు అవకాశం ఉన్న పరిష్కరిస్తానని వార్డ్ లో అనేక సమస్యలు ఉన్నాయి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నుండి నిధులు తీసుకువచ్చి అయిన వీటన్నిటిని తనను గెలిపిస్తే పరిష్కరిస్తానని అందుకు 7 వార్డ్ ప్రజలు ఆలోచించి ఈసారి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని 7వ వార్డు అభ్యర్థి తెలుగు మధు ఓటర్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా బుధవారం ఇంటింటి ప్రచారం చేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేస్తే వార్డు సమస్యలను తీర్చేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వార్డ్ ఓటర్లకు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు: ముగ్గురు నేతల సస్పెన్షన్

**సంగారెడ్డి, వుదయం**





కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ పార్టీని నష్టపరిచే కార్యకలాపాలకు పాల్పడిన ముగ్గురు నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల కమిటీ ప్రకటించింది. వివరాలు ఇలా ఉన్నాయి: 29వ వార్డు:కాంగ్రెస్ కండువా ధరించి ఉండి, పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఇతర పార్టీలకు ఓట్లు వేయించడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీల్ జై కుమార్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది. 30వ వార్డు:పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన ఎక్స్ కౌన్సిలర్ నవాత్ నాగరాజు ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. 18వ వార్డు: యూత్ కాంగ్రెస్‌లో పనిచేస్తున్న ఒక అనామక వ్యక్తి పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తూ పార్టీకి నష్టం కలిగిస్తున్న నేపథ్యంలో, సల్మాన్నాలిక్ అతడిని యూత్ కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేయడం జరిగిందిపార్టీ క్రమశిక్షణను కాపాడటంలో ఎలాంటి రాజీ లేదని, పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ ఎన్నికల కమిటీ స్పష్టం చేసింది.ఈ మేరకు సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల కమిటీ అధికారికంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

# శ్రీశ్రీశ్రీ స్ఫటిక రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**గద్వాల, వుదయం**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం నందు శ్రీశ్రీశ్రీ స్ఫటిక రామలింగేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ప్రచార రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి డా. ఆంజనేయ గౌడ్, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్, మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ ఆంజనేయులుకు పీహెచ్.డీ.

**సంగారెడ్డి జిల్లా, వుదయం**



ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి పాటంశెట్టి ఆంజనేయులును డాక్టరేట్ వరించింది. 'ఎంచుకున్న ఔషధాల (ఇరినోటెకాన్, సునిటినిబ్) మెరుగైన క్యాన్సర్ నిరోధక సామర్థ్యం కోసం అల్ట్రాసౌండ్-ఆధారిత నానోబబుల్ ఔషధ పంపిణీకి మార్గదర్శనం' అనే అంశంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.కొలొరెక్టర్ క్యాన్సర్ చికిత్సలో వైద్యపరంగా ఆమోదించబడిన క్యాన్సర్ నిరోధక మందులు, ఇరినోటెకాన్, సునిటినిబ్ ల చికిత్సా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి డెక్స్ట్రాన్-ఆధారిత, అల్ట్రాసౌండ్-ప్రతిస్పందించే నానోబబుల్లను అభివృద్ధి చేయడంపై డాక్టర్ ఆంజనేయులు పరిశోధన దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం గణనీయంగా మెరుగైన ఔషధ విడుదల, జీవ లభ్యత, క్యాన్సర్ నిరోధక కార్యకలాపాలను, తగ్గిన దైహిక విషప్రక్రియను ప్రదర్శించిందన్నారు.ఈ పరిశోధన ఫలితాలు నానోబబుల్-సహాయ ఔషధ పంపిణీని లక్ష్య, ఉద్దీపనలకు ప్రతిస్పందించే క్యాన్సర్ చికిత్సకు ఒక ఆశాజనక వేదికగా నిర్ధారిస్తాయని, భవిష్యత్తులో క్లినికల్ అనువాదానికి బలమైన సామర్థ్యాన్ని అందిస్తాయని వివరించారు.డాక్టర్ ఆంజనేయులు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నికల విధులకు హాజరు కావాలిమహబూబ్ నగర్ ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి) కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో బుధవారం అదనంగా అవసరం ఉన్న 61 మంది పి.ఓ, ఓ .పి.ఓ లకు మొదటి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ లో శిక్షణ నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల విధులకు నియమింపబడిన అందరూ హాజరు కావాలని, ఏలాంటి పొరపాటులకు తావివ్వకుండా విధుల్లో పని చేయాలని ఆదేశించారు.ఈ శిక్షణ కార్యక్రమం లో సిఎంఓ సుధాకర్ రెడ్డి, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ నాగరాజు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**వెల్దండ, వుదయం**

మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ లు పేర్కొన్నారు మండల కేంద్రంలోని రూ.10 లక్షలతో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ మహిళా శక్తి భవన్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ లు స్థానిక పాలకవర్గంతో కలిసి భూమి పూజ చేశారు. అదేవిధంగా ఆరు లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రారంభించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, ఉప సర్పంచ్ ఎర్ర శీను, గ్రామ వార్డు మెంబర్లు గోసుల కొండయ్య, గుద్దటి కిష్టాలు, మల్లేశ్వరి రంగనాథం, జంగిలి సునీత ఆనంద్, రేవెల్లి మానస రాజు, మారపల్లి శ్రీను,పిల్లి దేవేందర్, కవిత రమేష్, మసిగుండ్ల వెంకటేష్, బాదేపల్లి రమేష్, శిరసనగండ్ల శేఖర్, వాణి పురుషోత్తం చారి, రాఘవేందర్ రెడ్డి, ఎండి అమిద్, మట్ట నాగేశ్వర్, కృష్ణ ముదిరాజ్, కాషారపు వెంకటయ్య, పుట్ట యాద య్య, పుల్లయ్య, మల్లయ్య, మాసుల బాలరాజ్, మట్ట నిరంజన్, రేవల్లి రాజు, గుద్దటి నారాయణ, సుధాకర్, కృపానందం, శేఖర్, శ్రీను, మల్లేష్, మట్ట భరత్ గౌడ్, తుంగ శీను, ఈదులపల్లి శ్రీనివాస్, అధికారులు పంచాయతీ రాజ్ Ae, సురేందర్ రెడ్డి, కార్యదర్శి గిరి, గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని బొంద పెట్టాలి..
## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

**నాగర్ కర్నూల్, వుదయం**



పరిపాలనను గాలికొదిలేసి రాష్ట్రాన్ని నాశనం చేస్తూ..ప్రజలకు ఎన్నో అలవి కాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఆ హామీలను నెరవేర్చడం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మున్సిపల్ ఎన్నికల్లో బొంద పుట్టాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు బుధవారం నాడు జిల్లా కేంద్రంలోమున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ లోని 02,13,12 వార్డులలో బిఆర్ఎస్పార్టీ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం చేసిన మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి, సందర్భంగా ఆయా వార్డులలోని కాలనీలలో పర్యటిస్తూ కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గతంలో జరిగిన అభివృద్ధి ఏమిటి,ఈ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి ఏమిటిఅని ఆలోచించి ఓటు వేయాలి అని కోరారు,గత ప్రభుత్వంలో నాగర్ కర్నూల్ పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వాటిని ప్రజలకు వివరిస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు చేస్తున్న మోసాలను బాకీ కార్డు ద్వారా ప్రజలకు వివరించారు,ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల పార్టీ అభ్యర్థులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ అన్యాయానికి ఎదురు నిలబడి ప్రజల గుండెల్లో చోటు సంపాదించిన స్వప్న శంకర్

**సంగారెడ్డి జిల్లా, వుదయం:**

## ఇంద్రేశం మున్సిపాలిటీ 8వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా సంచలన పోటీ!



ఇంద్రేశం మున్సిపాలిటీ 8వ వార్డు రాజకీయాల్లో ఊహించని మలుపు చోటుచేసుకుంది. తెలంగాణ ఉద్యమం నాటి నుంచి టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) పార్టీలో నిబద్ధతతో పనిచేసిన బేగారి స్వప్న శంకర్ గారు, పార్టీ పెద్దల నిర్లక్ష్యానికి ఎదురొడ్డి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నారు.ప్రజల కష్టాల్లో నీడలా నిలిచిన నాయకుడిగా స్వప్న శంకర్‌కు వార్డులో మంచి పేరు ఉంది. పేద విద్యార్థులకు పుస్తకాలు పంచుతూ విద్యకు చేయూతనిచ్చిన వ్యక్తి. యువతను క్రీడల వైపు మళ్లిస్తూ పోటీలతో ఉత్సాహం నింపిన నేత. మహిళల ప్రతిభకు వేదికగా రంగోలి పోటీలు నిర్వహించి ప్రోత్సహించిన సేవాభావి. పేదల దాహార్తిని తీర్చేందుకు శుద్ధ నీటి సరఫరా కార్యక్రమాలు చేపట్టిన నాయకుడు.న్యాయ సమస్యలతో ఇబ్బంది పడే గ్రామస్తులకు ముందుండి పోరాడిన చరిత్ర కూడా ఆయనదే. అందుకే "స్వప్న శంకర్ అంటే సేవ" అన్న నమ్మకం ప్రజల్లో బలంగా పాతుకుపోయింది.మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్ దాదాపు ఖాయం అనుకున్న సమయంలో, సర్వే పేరుతో తన పేరును తొలగించి అసత్య నివేదికలతో దెబ్బకొట్టారని స్వప్న శంకర్ సంచలన ఆరోపణలు చేశారు. పార్టీ నాయకులకు మొరపెట్టుకున్నా స్పంద న లేకపోవడంతో, చివరకు ప్రజలకే ఆశ్రయంగా స్వతంత్రంగా రంగంలోకి దిగినట్లు తెలిపారు.

**ప్రజలే తన బలం!**

"ప్రజలే నా పార్టీ – అభివృద్ధే నా లక్ష్యం" అంటూ స్వప్న శంకర్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజల మద్దతుతో గెలిచి, వార్డులో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వపథకాలు ప్రతి పేద ఇంటికీ చేరేలా పనిచేస్తానని, క్షేత్రస్థాయి కార్యకర్తల శ్రమకు గౌరవం ఇస్తానని హామీఇచ్చారు. ఇప్పటికే ఇంద్రేశం మున్సిపాలిటీ 8వవార్డులో స్వప్న శంకర్‌కు లభిస్తున్న ఆదరణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# త్రాగునీటి సమస్య పైన ప్రత్యేక కార్యక్రమంలోఎంపీడీఓ కృష్ణయ్య

**ఊర్కొండ న్యూస్, వుదయం**

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం లో పలు గ్రామాలలోఈ రోజు త్రాగునీటి ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రేవల్లి, తిమ్మన్నపల్లి, రాచాల పల్లి గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్స్, పంచాయతీ కార్యదర్శులతో రాబోయే వేసవిలో ప్రజలు ఎలాంటి త్రాగునిటి సమస్యలు ఎదుర్కోకుండా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని, రిపేరు చేయాల్సిన బోర్ మోటార్లు ఏమైనా ఉంటే వాటిని రిపేరు చేయించుటకు, పైపు లైన్ లీకేజిలు బాగుచేయించుటకు, హ్యాండ్ పంపులు రేపేరు చేయించుటకు, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయుటకు లీజ్ బోర్లు మాట్లాడుకొని సిద్ధంగా ఉండుటకు సూచనలు చేయడం జరిగింది.

అలాగే అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టి గ్రామాలను పరిశుభ్రతతో ఉంచుటకు చర్యలు తీసుకొనుటకు తెలియజేయడం జరిగింది. రాచాలపల్లి నర్సరీని సందర్శించి, నాణ్యమైన విత్తనాలు తెప్పించి నాటుటకు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది. ఈ సందర్శనలో సంబంధిత గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# పెద్ద చింతకుంటలో రేణుక ఎల్లమ్మ బండారు వేడుకలు



**మరికల్, వుదయం**

మరికల్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో బుధవారం భక్తిశ్రద్ధలతో రేణుక ఎల్లమ్మ బండారు వేడుకలు ఘనంగా జరిగాయి.అమ్మ వారు పటాన్ని ప్రతిష్టించి భక్తులు ఒకరిపై ఒకరు బండారు పసుపు చల్లుకుంటూ మొక్కులు తీర్చుకున్నారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీ గా తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ గ్రామ సర్పంచ్ తిరుపతమ్మ కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి తో పాటు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం పైన అవగాహన కార్యక్రమం

**నారాయణఖేడ్, వుదయం**



మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం – పోష్ యాక్ట్ పైన వర్క్‌షాప్, అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలకు సురక్షితమైన పని వాతావరణం కల్పించడం, చట్టాలపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మహిళా శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి అనంతరం ఆమె మాట్లాడుతూ పనిచేసే ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొనే లైంగిక వేధింపుల నుంచి రక్షణకు పోష్ యాక్ట్ ఎంతో కీలకమని తెలిపారు.ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదు కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం, లోకల్ కమిటీ పాత్ర ఫిర్యాదు చేసే విధానం, అలాగే మహిళలు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయడానికి ఉపయోగపడే సీ-బాక్స్ పోర్టల్ గురించి సవివరంగా వివరించారు. మహిళలు భయపడకుండా తమ హక్కుల కోసం ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.అనంతరం నారాయణఖేడ్ డివిజన్ డీఎస్పీ శ్రీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మహిళలపై జరిగే లైంగిక దాడులు, వేధింపులకు సంబంధించిన వివిధ చట్టాలు, నేర నిర్ధారణ, దర్యాప్తు ప్రక్రియ, నేరాలకు విధించే శిక్షల గురించి అవగాహన కల్పించారు.

మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు .అలాగే నారాయణఖేడ్ మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ కౌన్సిల్ నరసింహారావు మాట్లాడుతూ, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, ఉచిత న్యాయ సేవలు, న్యాయ సహాయం పొందే విధానం గురించి వివరించారు.చట్టపరమైన అవగాహన మహిళలను మరింత బలంగా నిలబెడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సుజాత , మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయ కర్త గడ్డం పల్లవి , నారాయణఖేడ్ ఎస్సై మొగులయ్య , సీ-టీమ్ ఎస్సై తులసీరామ్, నారాయణఖేడ్ కోర్టు బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ శ్రీ భోజీరెడ్డి, న్యాయవాదులు ,ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు, న్యాయ సేవా సంస్థ సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అభ్యర్థుల గెలుపు కోసం..
## అడుగులో అడుగులు వేస్తూ..

**నారాయణపేట, వుదయం**



నారాయణపేట మున్సిపల్ కౌన్సిల్ అభ్యర్థుల గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి అభ్యర్థుల తో పాటు అడుగులో అడుగులు వేస్తూ గెలుపుకై ముందుకు సాగుతున్నారు. నారాయణపేట పట్టణంలో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని చూసి బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన బుధవారం అశోక్ నగర్,పరమారెడ్డి కాలనీ 7, 8 వార్డుల లో అభ్యర్థులతో పాటు అడుగులు వేస్తూ ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం బి ఆర్ ఎస్ పాలనలోనే అభివృద్ధి జరిగిందని అన్నారు. రోడ్డు వెడల్పు,హైమాస్ట్ లైట్లు,సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. బి ఆర్ ఎస్ కు మున్సిపాలిటీని పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ఆయా వార్డుల అభ్యర్థులు అమ్మపల్లి శిరీష చెన్నారెడ్డి, భరత్ ల తో పాటు నాయకులు పాల్గొన్నారు.

# అమ్ముడుపోయే ఓటుతో అభివృద్ధి ఆవిరి.. అవినీతికి పునాది

**మంథని, వుదయం**

## ప్రలోభాలకు లొంగవద్దని మంథని మేధావుల హెచ్చరిక




మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో మంథని గడ్డపై ఓటు విలువపై గంభీర చర్చ మొదలైంది. "ఓటు వేయడం నీ బాధ్యత.. కానీ అమ్ముకోవడం నీ తరానికి చేసే ద్రోహం" అంటూ మేధావులు, విద్యావంతులు గళమెత్తుతున్నారు. ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు విసిరే ప్రలోభాల వలల్లో చిక్కుకుంటే, పట్టణ ప్రగతి ఐదేళ్ల పాటు చీకట్లోకి వెళ్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓటు అనేది కేవలం కాగితం మీద గుర్తుకాదని, అది మంథని తలరాతను మార్చే వజ్రాయుధమని వారు స్పష్టం చేస్తున్నారు. అమ్ముడుపోయే ఓటు.. ప్రశ్నించే గొంతును నొక్కుతుంది!క్షణికావేశంలో తీసుకునే వందలరూపాయల నోటు లేదా మద్యం సీసా, దీర్ఘకాలంలో ప్రజలపై తీరని భారంగా మారుతుందని సామాజిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఓటును అమ్ముకున్న రోజే.. పౌరుడు తన ప్రాథమిక హక్కును, ప్రశ్నించే నైతికతను కోల్పోతాడని వారు గుర్తు చేస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి కనీస సౌకర్యాల గురించి అడిగే ధైర్యం ఉండాలంటే, ఓటు అమ్ముడుపోనిదై ఉండాలి. "నోటుతో గెలిచిన నాయకుడు సంపాదనపైనే దృష్టి పెడతాడు తప్ప, సేవపై కాదు" అని వారు తేల్చి చెబుతున్నారు. వ్యక్తిత్వమే గీటురాయి కావాలి..అభ్యర్థులఆకర్షణీయమైన మాటలను కాకుండా, వారి గత చరిత్రను, వ్యక్తి త్వాన్ని, ప్రజల పట్ల వారికున్న నిబద్ధతను బేరీజు వేయాలని విద్యావంతులు సూచిస్తున్నారు. కేవలం ఎన్నికల సమయంలో ప్రత్యక్షమయ్యే 'సీజనల్' నాయకుల కంటే, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకునే వారికే పట్టం కట్టాలని పిలుపునిస్తున్నారు.ప్రజాస్వామ్యానికి మంథని ఆదర్శం కావాలి!స్వేచ్ఛగా, నిర్భయం గా, ప్రలోభాలకు అతీతంగా ఓటు వేయడం ద్వారానే మంథని మున్సిపాలిటీలో పారదర్శక పాలన సాధ్యమవుతుందని మేధావి వర్గం అభిప్రాయపడుతోంది.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

**కల్వకుర్తి, వుదయం**

## ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఒకటో వార్డు అభ్యర్థి దేరంగుల శివకృష్ణ

ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తామని కల్వకుర్తి మున్సిపాలిటీ ఒకటో వార్డు అభ్యర్థి దేరంగుల శివకృష్ణ కోరారు బుధవారం వార్డులో చైర్మన్ అభ్యర్థి రత్నమాల బృంగి ఆనంద్ కుమార్ మరియు కార్యకర్తలతో కలిసి ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు అధికార పార్టీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రెడ్డి బాలాజీ సింగుల సహకారంతో వార్డులోని సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు వార్డు లోని మహిళలు నాయకులు పెద్ద ఎత్తున మద్దతు ప్రకటించి ప్రచారంలో పాల్గొన్నారు.



# మంథని అభివృద్ధిపై ఆలోచన చేయండి..
## గులాబీ జెండాను గెలిపించండి!

**మంథని, వుదయం**



మంథని పట్టణ భవిష్యత్తును కాపాడుకోవడానికి, అభివృద్ధిని తిరిగి గాడిలో పెట్టడానికి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. బుధవారం మంథని క్రీడా మైదానంలో వాకర్స్‌తో కలిసి ఆయన కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థులను పరిచయం చేస్తూ ఓట్లు అభ్యర్థించారు.మోసపోతే గోస పడుతాం..ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మంథని పట్టణం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. "బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని, నేటి దుస్థితిని ప్రతి ఒక్కరూ బేరీజు వేసుకోవాలి. మోసపూరిత మాటలకు లొంగిపోతే భవిష్యత్తులో గోస పడాల్సి వస్తుంది" అని ఆయన హెచ్చరించారు. ఓటు వేసే ముందు పట్టణ ప్రగతిని కాంక్షించే వారు ఎవరో ఆలోచించి నిర్ణ యం తీసుకోవాలని కోరారు. మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరాలి!మంథని మున్సిపాలిటీపై గులాబీ జెండాఎగురవేయడం ద్వారా నే పట్టణ రూపురేఖలు మారుతాయని మధూకర్ ధీమా వ్యక్తం చేశారు. ఆయా వార్డుల్లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు సేవాదృక్పథం కలిగిన వార ని, వారిని భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు, ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# శరీరంలో జరిగే సహజ క్రియలపై అవగాహన కలిగివుండాలి

**– జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజ్.**




జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 04(వుదయం జిల్లా ప్రతినిధి): బాలికలు శరీరంలో జరిగే సహజ క్రియలపై అవగాహన కలిగివుండాలని, కాన్సర్ బారినపడకుండా స్వీయ జాగ్రత్తలు పాటించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఏ.నాగరాజ్ అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కాన్సర్ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. జంగేడులోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ తగినంత నీరు సేవించడం, శారీరక వ్యాయాయం చేయడం ద్వారా అనారోగ్య సమస్యలకు దూరంగా ఉ ండవచ్చని సూచించారు. గైనకాలజి డాక్టర్లు ప్రత్యూష, లక్ష్మి లు మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ మరియు ఇతర క్యాన్సర్లు నేడు మహిళలను వేధిస్తున్న అతిపెద్ద సమస్య అని ప్రారంభ దశలోనే లక్షణాలను గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ఆరోగ్య స్పృహ కలిగివుండి జీవించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, డాక్టర్.నిహారిక, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, పుప్పాల శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. అక్షయ, న్యాయవాది మంగళపల్లి రాజ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 04(వుదయం జిల్లా ప్రతినిధి): సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం రేగొండ మహాత్మా జ్యోతి భా పూలే బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన సామాజిక న్యాయ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతి బా పూలే చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలు, మహిళలు, దివ్యాంగులు, వెనుకబడిన తరగతుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. సామాజిక న్యాయం ద్వారా సమానత్వం, సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం సాధ్యమవుతాయని తెలిపారు. ప్రతి పౌరుడు చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. వివక్షకు తావు లేకుండా సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం సామాజిక న్యాయం పాటింపుపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, డిసిఓ స్వప్న, ప్రిన్సిపాల్ అపర్ణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 30 రోజుల జైలు శిక్ష



కాజీపేట, ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి) : వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన శివరాత్రి దేవయ్య అనే వ్యక్తి గత రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో మద్యం సేవించి వాహనం నడుపుతూ 11వ సారి పోలీసులకు చిక్కడం తో ట్రాఫిక్ పోలీసులు సదరు వాహనదారున్ని బుధవారం రోజున సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా, సదరు వ్యక్తి ని (30)రోజులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.ఫాతిమా చిన్నప్ప తీర్పు వెల్లడించినట్లుగా కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న తెలియజేశారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**– సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్‌హో**



పెద్దవంగర, ఫిబ్రవరి 4 (వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని సర్పంచ్ ముద్దసాని పారిజాత, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. పెద్దవంగర గ్రామానికి చెందిన పొర్ల శ్రీను (50) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని వారు పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలే పట్టుకొమ్మలని, వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినోద్, మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర సంజీవ రావు, వార్డు సభ్యులు సోమలక్ష్మీ రాములు, ఓంకార్, సబిత కుమార్, సురేష్ బాబు, సంపత్, యాకయ్య, సీనియర్ నాయకులు శంభయ్య, భాస్కర్, మల్లయ్య, యాకయ్య, రాము, సోమయ్య, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలు పెంచాలి

**- ఎంఈఓ పురుషోత్తం రెడ్డి**




జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 04(వుదయం జిల్లా ప్రతినిధి): విద్యార్థుల్లో బయాలజీ టీచర్లు శాస్త్రీయ వైఖరులు పెంపొందించాలని మహాదేవపూర్ ఎం ఈ ఓ పురుషోత్తం రెడ్డి మరియు బాలుర స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్ అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మహాదేవపూర్ బాలుర స్కూల్ కాంప్లెక్స్ లో బయాలజీ టీచర్ల ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని, ఎస్ ఎస్ సి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా బి ప్రభాకర్ రెడ్డి పలు విషయాల మీద అవగాహన కల్పించారు. పాఠశాలల వారిగా ఉన్నతి బేస్ లైన్ మిడ్ లైన్ ప్రగతి, బెస్ట్ ప్రాక్టీసెస్, మోడల్ లెస్సన్ బోధన మరియు 10వ తరగతి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసే విధానంపై ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈ శిక్షణలో కార్యక్రమంలో ఐదు మండలాల బయాలజీ టీచర్లు సమ్మయ్య,శ్రీనివాస్,తిరుపతి రెడ్డి,కామిడి సతీష్ రెడ్డి, కుసుమ వెంకటేశ్వర్లు, దారం వెంకటేశ్వర్లు, రవీందర్, పాకాల శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు,దయానంద స్వామి, భాస్కర్, మేరీ బాయి,సువర్ణ,సంధ్య, జై రాజ్,శ్రీకాంత్, వెంగళ శ్యామ్ కుమార్,శ్రీనివాస్ గోపి నాయక్, రాజు,శివ, వసుధప్రియ, జ్యోతి, పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**– డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య**




హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి): గర్భిణీ స్త్రీలకు మాతా శిశు సంక్షేమానికి సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన కలిగించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య అన్నారు. భీమారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. బుధవారం రోజున జరిగే వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ద్యూలిస్టును పరిశీలించి వారందరికీ సమాచారం అందిందా లేదా ఎంతమందికి వ్యాక్సినేషన్ చేశారు తదితర వివరాలను పరిశీలించారు. టీబి వల్లనరబుల్ పాపులేషన్ స్క్రీనింగ్ త్వరగా పూర్తిచేయాలని, మొదటి త్రైమాసికంలోనే గర్భిణీ స్త్రీలను నమోదయ్యేలా చూడాలని, ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా ,సాధారణ ప్రసవాలు ప్రోత్సహించే విధంగా చూడాలని, గర్భిణీ స్త్రీలకు నమ్మకం కలిగించేలా వారికి సేవలందించడంతోపాటు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ గారు గర్భిణీ స్త్రీలకు వారు తీసుకోవలసిన జాగ్రత్తలు, లింగ నిర్ధారణ తగదని అమ్మాయి అయినా అబ్బాయి అయినా సమానంగా ఆదరించాలని , ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను ప్రోత్సహించే విధంగా వారి మొబైల్ కు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారాన్ని పంపించడం జరిగిందని, ఈ విషయం వారికి చేరిందా, వారి ప్రతిస్పందన తెలుసుకోవాలన్నారు. ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10,11వ వార్డు అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం..



కోరుట్ల ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి) తమను వార్డు కౌన్సిల్ గా గెలిపిస్తే వార్డుల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని కాంగ్రెస్ పార్టీ 10, 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దాసరి సునీత రాజశేఖర్ లు తెలిపారు బుధవారం వారు 10, 11వ వార్డులో ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా వార్డుల ప్రజలు దాసరి సునీత రాజశేఖర్ లకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఆశీర్వదించారు గతంలో తాము కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ గా వార్డును అనేక రంగాల్లో అభివృద్ధి చేశామని ముమ్ముందు కూడా మరింత అభివృద్ధి చేస్తామన్నారు ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే మరోసారి సేవ చేసి వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఇట్టి ప్రచార కార్యక్రమంలో దాసరి సునీత రాజశేఖర్ తో పాటు వార్డు ప్రజలు మహిళలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెరిమోనియల్ కిట్‌ల అందజేత!




సుబేదారి, ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి): వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ పిజి కళాశాల ఎన్ సి సి క్యాడెట్స్ కు పదిహేను వేల రూపాయల విలువగల 25 సెరిమోనియల్ కిట్ లు కళాశాల జువాలజీ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపాల్ డా.జి.సుహాసిని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి ఎన్ సి సి కేడేట్స్ కొరకు 25 సెరిమోనియల్ కిట్ లు అందించిన డా. జి . సుహాసినికి అభినందనలు తెలుపుతూ , ఎన్ సి సి క్యాడేట్స్ ఎన్ సి సి శిక్షణ తీసుకుంటూనే,చదువులోనూఅన్ని రంగాలలో రాణించాలని , ఉత్తములుగా ఎదుగుతూ కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా డా. జి. సుహాసిని మాట్లాడుతూ కళాశాల ఎన్ సి సి క్యాడెట్లు ఒకే సారి ముగ్గురు 2026 జనవరి 26 న డిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్ కు వెళ్లి రావడం కళాశాలకు గర్వకారణమని వారిలాగానే ప్రతి వత్సరం ఇలాగే కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని కోరుతూ ప్రతి సంవత్సరం ఢిల్లీలో రిపబ్లిక్ డే లో పాల్గొనాలని క్యాడేట్స్ ను ప్రోతహిస్తూ వారికి సెరిమోనియల్ కిట్ లు అందించినట్లు చెప్పారు. కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది డా . జి.సుహాసిని ని ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ సి సి ఇన్చార్జి ఆఫీసర్ డా.బి.సువర్ణ , కళాశాల అధ్యాపకులు , బోధనేతర సిబ్బంది మరియు ఎన్ సి సి క్యాడెట్ లు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగికి జేఏసీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.



ఫిబ్రవరి 04 ధర్మసాగర్ (వుదయం ప్రతినిధి): ఈరోజు బుధవారం జేఏసీ ఎన్ హెచ్ ఎం ఆధ్వర్యంలో అమరులైన సెకండ్ ఏఎన్ఎం జీనత్ ని కరీంనగర్ లోని వాళ్ల స్వస్థలంలో కలవడం జరిగినది. జీనత్ ఎన్ హెచ్ ఎం విభాగంలో సెకండ్ ఏఎన్ఎం గా చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉ న్నటువంటి శాలపల్లి సబ్ సెంటర్లో గత 16 సంవత్సరాల పైగా ఎనలేని సేవలు అందించారు. అలాంటి తాను దురదృష్టవశాత్తు గత నెల 19వ తారీకు రోజు మరణించడం జరిగినది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రాష్ట్రస్థాయిలో ఎన్ హెచ్ ఎం జేఏసీ ఆధ్వర్యంలో సేకరించిన విరాలాలని రూపాయలు 30,000 వారి కుటుంబానికి అందించి, అలాగే కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని కలిసి వాళ్ళ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ మహేందర్ రావు పుట్ట, డాక్టర్ నవీన్ కుమార్,రుక్మొద్దీన్, స్వామి, సుమన్, రమేష్,నరేష్,స్కైలాబ్ రాణి,శ్రీధర్, అఖిల్,ఎన్ హెచ్ ఎం ఉ ద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ లో ఘనంగా సీఎం కప్ క్రీడా పోటీలు



జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 04(వుదయం జిల్లా ప్రతినిధి): మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం జరిగిన సీఎం కప్ క్రీడా పోటీలలో మండలంలోని అన్ని గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొని క్రీడా ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్, మాట్లాడుతూ క్రీడా పోటీలు శారీరక మానసిక దృఢత్వానికి ప్రత్యేకంగా నిలుస్తాయని అందరూ వారి వారి వయస్సులో వారి ఇష్టాలను బట్టి కచ్చితంగా క్రీడా మైదానంలో ఆడాలని సూచించారు ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుటకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మండల తహసిల్దార్ రామారావు మాట్లాడుతూ రాబోయే ఒలంపిక్స్ కి భారత క్రీడాకారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని భారతదేశానికె ఎక్కువ పథకాలు గెలుచుకోని రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల విద్యాధికారి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం కోసం మరియు గెలుపు ఓటమిని సమానంగా స్వీకరించుటలో క్రీడలు తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు వ్యాయామ ఉపాధ్యాయులకు టీ షర్టులను పంపిణీ చేశారు అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తుంగల శ్రీజ గ్రామ వార్డు సభ్యులు తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశం



కోరుట్ల ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి మున్సిపల్ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని జగిత్యాల మెట్‌పల్లి కోరుట్ల రాయికల్ ధర్మపురి ఈ 5 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసి బీ ఫామ్‌లు అందజేశామని తెలిపారు అలాగే జనరల్ స్థానాల్లో కూడా బీసీలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించామని తెలిపారు స్థానిక ఎమ్మెల్యే వైఖరి పై ఆవేదన వ్యక్తం చేసిన ఆయన ఒకరోజు కాంగ్రెస్ పార్టీ అంటూ మరో రోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేను అంటూ మాట్లాడటం ప్రజలను మోసం చేయడమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అంటావు కానీ నీ పక్కనే కాంగ్రెస్ బీ ఫామ్ పొందిన అభ్యర్థులు ఉంటారు ఈ దుస్థితి ఎందుకు వచ్చింది? తిట్లు తినాల్సిన అవసరం ఏమొచ్చింది?" అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ రైతు బంధు రైతు బీమా ఫీజు ప్రియంబర్స్మెంట్ ఉచిత విద్యుత్ ఆసరా పింఛన్లు వంటి పథకాలు బీఆర్ఎస్ పాలనలో అమలయ్యాయని గుర్తు చేశారు అనంతరం దావ వసంత సురేష్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో లబ్ది పొందడానికే స్థానిక ఎమ్మెల్యే 'నేను బీఆర్ఎస్ లోనే ఉన్నా అని చెబుతున్నారు సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టు స్పీకర్ నడుచుకోవడంతో రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అంటున్నందున బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి రావాలని బీఆర్ఎస్ కండువా కప్పుకొని బీఆర్ఎస్ ప్రచార రథంలో తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారానికి రావాలని డిమాండ్ చేశారు అనంతరం జగిత్యాల పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులుగా నియమితులైన ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు ఉపాధ్యక్షులు వొళ్లెం మల్లేశం ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు రియాజ్ ఖాన్ మజాహిర్ రిజ్వాన్ జూనైద్ చిట్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా...

**– కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జిందం లక్ష్మీనారాయణ**

**– 32 వ వార్డు ఇంటింటి ప్రచారం నిర్వహించిన జిందం లక్ష్మీనారాయణ**

**– వార్డు సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం...**



కోరుట్ల ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ ఎన్నికల ప్రచార క్షేత్రంలో 32వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జిందం లక్ష్మీనారాయణ ఇంటింటా తిరుగుతూ ప్రచారాన్ని చేపట్టారు బుధవారం వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మాట్లాడుతూ వార్డు ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే 32వ వార్డును కోరుట్ల పట్టణంలోని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రజా సమస్యలే పరిష్కారమే తన ఎజెండాగా ముందుకు సాగుతున్నానని వార్డులో ముఖ్యంగా తాగునీరు డ్రైనేజీ వీధి దీపాల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తానని కృషి చేస్తానని తెలిపారు నిరంతరం ప్రజల మధ్య ఉ ంటూ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ వార్డును సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు ఇట్టి ప్రచారంలో జిందం లక్ష్మీనారాయణ మణి దంపతులతో పాటు వార్డు ప్రజలు మహిళలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్ళేందుకు బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి...

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి) మెట్‌పల్లి పట్టణ 16,17,18 వార్డులకు సంబంధించి రాజకలమందిర్ అలాగే 6వ వార్డు లో మున్సిపల్ ఎన్నికల కార్నర్ మీటింగ్ లు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని రాజకలమందిర్ రోడ్ పరిధిలోని 16, 17, 18 వార్డుల ఎన్నికల ప్రచార కార్నర్ మీటింగ్ అలాగే మెట్‌పల్లి పట్టణంలోని 6వ వార్డులో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో పాల్గొని భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సంజయ్ ప్రజలను కోరారు అలాగే మెట్‌పల్లి పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉండే మంచి మున్సిపాలిటీ పాలన అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు.

ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంధ్య తో పాటు ఆయా అవార్డుల అభ్యర్థులు వార్డుల ప్రజలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 14, 15 తేదీలలో.. 'డీడీఏ గ్రీన్ ఎక్స్‌పో 2026'

హైదరాబాద్,2026 ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి): యమునా నదీ తీర ప్రాంతాల పునరుజ్జీవనంలో సాధించిన విజయాల స్ఫూర్తితో ఢిల్లీ అభివృద్ధి సంస్థ (డీడీఏ) మొదటిసారి 'డీడీఏ గ్రీన్ ఎక్స్‌పో 2026' నిర్వహించేందుకు సిద్ధమైంది. న్యూఢిల్లీలోని బాన్సేరా పార్క్ వేదికగా ఫిబ్రవరి 14, 15 తేదీల్లో జరగనున్న ఈ జాతీయ స్థాయి ప్రదర్శనను ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, డీడీఏ ఛైర్మన్ వినయ్ కుమార్ సక్సేనా పర్యవేక్షిస్తున్నారు. వాతావరణ మార్పులను తట్టుకునే సుస్థిర పట్టణ నమూనాలు, గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ప్రకృతి ఆధారిత పరిష్కారాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ఎక్స్‌పో సాగనుంది. అంతర్జాతీయ నిపుణులు, విధాన రూపకర్తలు, పర్యావరణ వేత్తలను ఒకే వేదికపైకి తెస్తుంది. భవిష్యత్తు తరాల కోసం పచ్చని నగరాల రూపకల్పనకు ఈ సదస్సు దిశానిర్దేశం చేయనుంది. అసిత, బాన్సేరా, వాసుదేవ్ ఘాట్, యమునా వటిక వంటి ప్రదేశాల అభివృద్ధి ద్వారా వరద మైదానాలకు పునరుజ్జీవం కల్పించడమే కాకుండా ఢిల్లీ ప్రజలను యమునా నదికి మరింత దగ్గర చేయడంలో సాధించిన ఫలితాల ఆధారంగా ఈ ఎక్స్‌పో నిర్వహిస్తున్నారు. ఈ రెండు రోజుల ఎక్స్‌పోలో సుస్థిర పట్టణ పర్యావరణ వ్యవస్థలు, గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించిన వినూత్న ఆవిష్కరణలు, ఉత్తమ ఆచరణలపై ప్రదర్శనలు, ప్రత్యక్ష ప్రదర్శనలతో పాటు నిపుణుల నేతృత్వంలో నిర్వహించే సాంకేతిక సదస్సులు ఉంటాయి. వాతావరణ మార్పులు, నీటి కొరత, పర్యావరణ సవాళ్లను ఎదుర్కొంటున్న నగరాలకు అనుసరించదగిన, విస్తరించదగిన నమూనాలపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. అవగాహన ఒప్పందాలు కూడా ఈ ఎక్స్‌పోలో ఖరారు కానున్నాయి. ఈ సందర్భంగా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, ఢిల్లీ అభివృద్ధి సంస్థ (డీడీఏ) ఛైర్మన్ వినయ్ కుమార్ సక్సేనా మాట్లాడుతూ నేటి నగరాలు సంప్రదాయ వృద్ధి నమూనాలను దాటి, అభివృద్ధి కేంద్ర బిందువుగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చే, సహకార దృక్పథంతో కూడిన ఆలోచనతో రాజధానిలో పట్టణ వృద్ధిని దోహదపడాలని పేర్కొన్నారు. సుస్థిరత, గ్రీన్ టెక్నాలజీలను ప్రోత్సహిస్తూ స్థానిక వృక్షాల ఆధార ల్యాండ్‌స్కేపింగ్, నీరు, వ్యర్థాల పట్ల ప్రణాళికలు, ప్రకృతి ఆధారిత పరిష్కారాలను భాగం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

NEXT KEY
COMMUNICATIONS
Azam Khan
ph no: 9848343882, 6303093338

# ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి...

**- రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి**
**- మున్సిపల్ ఎన్నికల నిర్వహణ భద్రతపై వీడియో కాన్ఫరెన్స్**



జగిత్యాల ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా స్వేచ్ఛాయుతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై జిల్లాల ఎస్పీలు పోలీస్ కమిషనర్లు ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో డీజీపీ ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ పాత్ర ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు (ఏంసీసీ) పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు క్రిటికల్ సున్నిత ప్రాంతాలపై పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంత వాతావరణంలో కొనసాగేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ బాధ్యతలు అత్యంత కీలకమని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు గత ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులు ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులు పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు అనుమానితులను గుర్తించి బైండోవర్ చర్యలు తీసుకోవాలని తెలిపారు జిల్లాలోని మున్సిపాలిటీల వివరాలు సమస్యాత్మక అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గ్రామాల వివరాలపై సంబంధిత అధికారులకు పూర్తి స్థాయి అవగాహన ఉండాలన్నారు ప్రతి అధికారి తన పరిధిలో పరిస్థితులపై స్పష్టమైన సమాచారం కలిగి ఉండాలని సూచించారు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేయాలని డబ్బు మద్యం తదితర ప్రలోభాలకు సంబంధించిన అక్రమ రవాణా పంపిణీపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు పోలింగ్‌కు ముందు పోలింగ్ రోజున అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించాలని తెలిపారు అలాగే సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం రెచ్చగొట్టే వ్యాఖ్యలు అసత్య వార్తలపై సైబర్ విభాగం ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టి చట్ట విరుద్ధంగా వ్యవహరించే వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా బందోబస్తు ఏర్పాటు చేసి ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తి భద్రత కల్పించాలని సూచించారు ఈ సమావేశంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పాల్గొని జగిత్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల భద్రతా ఏర్పాట్ల వివరాలను డీజీపీ కి వివరించారు ఇట్టి వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎస్పీ రఘు చందర్ ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 190 నామినేషన్‌లకు 6 నామినేషన్ల ఉపసంహరణ...

**- బరిలో 184 మంది అభ్యర్థులు**

కోరుట్ల ఫిబ్రవరి 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపాలిటీ రెండో సాధారణ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన స్క్రూటి దశ శనివారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన నామినేషన్ల పరిశీలన కార్యక్రమం ముగియగా 33 వార్డులకు గాను 190 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు అందులో ఆదివారం 3 నామినేషన్ల ఉపసంహరణ సోమవారం 3 నామినేషన్ల ఉపసంహరణ జరగగా మంగళవారం 34 నామినేషన్ల ఉపసంహరించకున్నారు మంగళవారం వరకు మొత్తం 40 మంది అభ్యర్థులు నామినేషన్ లు ఉపసంహరించుకోగా 150 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు.

# మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తాం...



కోరుట్ల ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 15వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ కౌన్సిలర్ ఆడెపు కమల మధు దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో గతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మరోసారి అవకాశం ఇచ్చి మమ్మల్ని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థి ఆడెపు కమల మధు దంపతులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు నజ్జు ఇసాక్ రూబిన్ ఆనంద్ వినోద్ వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం...

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మంగళవారం పాల్గొని స్వామివారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా అగ్ని గుండాల కార్యక్రమం కనుల పండుగగా నిర్వహించారు ఈకార్యక్రమంలో జువ్వడి కృష్ణారావుతో తో పాటు స్థానిక సర్పంచ్ సంపతి శాంతా ఆశాలు మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎల్లాల జలపతి రెడ్డి మాజీ ఎంపీపీ నల్ల రాజన్న రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారం...

**- వార్డుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం...**
**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**
**- ఎమ్మెల్సీ బల్మూరు వెంకటి**



మెట్ పల్లి ఫిబ్రవరి 04 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలోని 8,10,20,3,17వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇట్టి ఎన్నికల ప్రచారంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ బల్మూరు వెంకటి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ వార్డులు అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను కూడా అందజేయడం జరిగిందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వారి కార్యకర్తలకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అదికూడా నామమాత్రంగానే జరిగిందన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా జాడి అచ్యుతం.



ఖానాపురం ఫిబ్రవరి 4 (వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా జాడి అచ్యుతంను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యర్ల జగన్మోహన్ రెడ్డి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు తెలిపారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడిగా జాడి అచ్యుతం, ఉపాధ్యక్షుడిగా జాటోతు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా పెసరు రాణిగోవర్ధన్ రెడ్డి, కోశాధికారిగా పిండి అనూషకుమార్, సహాయ కార్యదర్శిగా మూడు దేవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బోడ రమేష్, భూక్యా భానుప్రసాద్, ఉప సర్పంచ్ ఆరె సంపత్ కుమార్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏల్ది శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నా ఆరాటం పోరాటం జగిత్యాల అభివృద్ధి కోసమే...

**- యావర్ రోడ్డు వెడల్పుకు కట్టుబడి ఉన్నా...**
**- ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు...**
**- గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా...**




జగిత్యాల ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వంతో కలిసి పని చేస్తూ జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో 2023 డిసెంబర్ 7 కన్నా ముందు మొదలు పెట్టి తర్వాత పూర్తి చేసిన పనులకు పెండింగ్ బకాయిలు ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్ లకు చెల్లించడం జరిగిందని జగిత్యాల పట్టణంలో ఎక్కడా చూసిన అబివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు 1 కోటి రూపాయల తో ఎల్ ఎల్ గార్డెన్ దగ్గర చేపట్టిన పనులకు సీనియర్ నాయకులు అడ్డం పడ్డారు కోర్టు కేసు వేశారుని సొంత లాభం కాదు పట్టణ అభివృద్ధి కోసం పని చేసి అందరి పెండింగ్ బకాయిలు అందేలా చొరవ తీసుకున్నానన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో 62.5 కోట్ల యుఐడిఎఫ్ నేషనల్ హౌసింగ్ బ్యాంక్ నిధులు జగిత్యాల పట్టణానికి తీసుకురావడం జరిగిందని హరిని ఎంటర్ప్రైజెస్ 7 కోట్ల 3 లక్షలు సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు టెండర్ వేశారు వారు జీవన్ రెడ్డి అనుచరులు అని అందరికీ తెలుసు కానీ పట్టణ అభివృద్ధి నాకు ముఖ్యం కాంట్రాక్టర్ ల గురించి ఆలోచన నాకు అవసరం లేదన్నారు కాంగ్రెస్ లో కలిసి పని చేస్తూ గత ప్రభుత్వాన్ని ఎన్నడు విమర్శించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం తో కలిసి పని చేసి 235 కోట్ల రూపాయలు ఆసుపత్రి జగిత్యాల కు మంజూరు చేయటం జరిగిందని పక్క జిల్లాలకు నూతన ఆసుపత్రి వచ్చిందా అని ప్రశ్నించారు మెడికల్ కాలేజీ కి 41 కోట్ల రూపాయలు పెండింగ్ బకాయి నిధులు మంజూరు చేయగా నేడు త్వరిత గతిన పనులు జరుగుతున్నాయని మెడికల్ కాలేజీ నర్సింగ్ కళాశాల తో పేద మధ్య తరగతి ప్రజలకు ఉపయోగంగా మారిందిందని గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానన్నారు ప్రజల ప్రేమ తో నా గెలుపు సాధ్యం అయిందని 200 కోట్ల రూపాయల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయిందని నీటి పారుదల శాఖ మంత్రి వద్ద స్థలం విషయంలో పెండింగ్ లో ఉందన్నారు ముఖ్యమంత్రి 5 కోట్ల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేయటం జరిగిందని ప్రభుత్వంలో కలిసి పని చేయని నియోజకవర్గాలకు నిధులు మంజూరు కాలేదనీ జగిత్యాల అభివృద్ధే నా లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు యావర్ రోడ్డు విస్తరణ విషయంలో పెట్రోల్ బంక్ విషయంలో నాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని యావర్ రోడ్డు ధర్మపురి రోడ్డులో రెసిడెన్షియల్ జోన్ లకు కమర్షియల్ నిర్మాణాలు అనుమతులు ఎవరి హయంలో ఇచ్చారో ప్రజలకు తెలుసునని 2021 లో యావర్ రోడ్డును 100 ఫీట్ ల రోడ్డు గా చేసి జోన్ల మార్పు చేయటం జరిగిందని ప్రజా ప్రతినిధులు భవిష్యత్ తరాల కోసం ఆలోచన చేయాలన్నారు యావర్ రోడ్డు లో ప్రభుత్వ స్థలాలు 100 ఫీట్లు వెడల్పు చేయటం జరిగిందని యావర్ రోడ్డు వెడల్పు కు కట్టుబడి ఉన్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావర్ రోడ్డు నిర్మాణం కోసం హామీ ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉన్న అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యం అని ప్రజలు ఆలోచన చేయాలని కోరారు నేను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అని ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నిధుల కోసం కలిస్తే బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు నానా హైరానా చేసి నా ఇల్లు హాస్పిటల్ పై దాడి చేశారు కనీసం వివరణ కూడా కోరలేదని అనర్హత కు స్పీకర్ దగ్గర పిటిషన్ వేశారన్నారు బిఆర్ఎస్ పార్టీ కి మొన్నటి వరకు నెలకు 5 వేల రూపాయలు పార్టీ ఫండ్ కూడా ఇచ్చానని నన్ను ఎన్ని విమర్శించినా రాష్ట్ర బిఆర్ఎస్ అధిష్టానాన్ని ఎన్నడూ విమర్శించలేదన్నారు జగిత్యాల ప్రజల సంక్షేమం అభివృద్ధి నాకు ముఖ్యం అని నా ఆరాటం పోరాటం జగిత్యాల అభివృద్ధి కోసమేనన్నారు ప్రభుత్వంతో కలిసి పని చేస్తా మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వంతో కలిసి పని చేసే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు సతీష్ గిరి నాగభూషణం డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ దామోదర్ రావు చెట్పల్లి సుధాకర్ క్యాదసు నాగయ్య తోట మల్లికార్జున్ గోడిసెల గంగాధర్ కౌన్సిలర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డు అందుకున్న కేపీఎస్ విద్యార్థులు



కోరుట్ల ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి) విద్యార్థుల్లో విద్యా ప్రతిభను ప్రోత్సహించేందుకు సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ నెలలో సర్ సివి రామన్ టాలెంట్ ఒలింపియాడ్ పరీక్ష నిర్వహించబడింది ఇట్టి పరీక్షలో కెపిఎస్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి జిల్లా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణం గడ్డం పార్థు (1వ తరగతి) రాష్ట్ర స్థాయి 3వ ర్యాంక్ ముడిగొండ సర్వజ్ఞ (2వ తరగతి) జిల్లా స్థాయి 2వ ర్యాంక్ సాధించగా ఈ సందర్భంగా విద్యార్థులకు సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డు సర్టిఫికెట్లు నగదు బహుమతులు హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో 3వ ఫిబ్రవరి నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. ఈ అవార్డులను ప్రముఖ సినీ నటులు శ్రీకాంత్ శివాజీ రాజా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్ గంటా శ్రీనివాస రావు సుచిర్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. ఇట్టి విజయం సందర్భంగా కోరుట్ల పబ్లిక్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు.

విద్యార్థుల అకాడెమిక్స్ కాకుండా అల్ రౌండ్ యాక్టివిటీస్ అభివృద్ధిలో కూడా కెపిఎస్ పాఠశాల తన ప్రతిభను మరోసారి నిరూపించిందని తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి...

**- నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన...**
**- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి) మెట్ పెల్లి మండలం బండ లింగపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ చేయాలన్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని తెలిపారు ఇటుక కంకర బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు గడువు లోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీలు కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకేపి సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలన్నారు దశల వారిగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు అనంతరం పలు మార్కింగ్ బెస్మెంట్ స్లాబ్ లెవెల్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి ఇండ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో శ్రీనివాస్ హౌసింగ్ పిడి ప్రసాద్ ఎంపిడివో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పెల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ...

**- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



మెట్ పెల్లి ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి) మెట్ పెల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు మందుల లభ్యత పరిశుభ్రత పరిస్థితులు సిబ్బంది హాజరు తదితర అంశాలనుజిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వార్డులు ఔషధ నిల్వ గదులను తనిఖీ చేసి రోగులకు అవసరమైన మందులు తగినంతగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు అలాగే ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా వైద్యులు సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో శ్రీనివాస్ జిల్లా ఆసుపత్రి కో ఆర్డినేటర్ రామకృష్ణ ఆసుపత్రి సూపరిండెంట్ సాజిద్ అహ్మద్ ఎమ్మార్వో నీత వైద్యులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మెట్ పల్లిలో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళన ప్రత్యేక ప్రదర్శన...



మెట్ పల్లి ఫిబ్రవరి 04 (వుదయం విలేఖరి) మహబూబ్ నగర్ జిల్లాలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నవీన్ హాజరై జరిగిన బీజేపీ విజయ సంకల్ప సమ్మేళన కార్యక్రమ ప్రత్యేక ప్రదర్శనను బుధవారం మెట్ పల్లిలో నిర్వహించారు ఈసందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని మఠంవాడ లో బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నవీన్ ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ఉపన్యాసం అందించారు ఈ కార్యక్రమానికి పట్టణంలోని అన్ని వార్డుల నుండి సుమారు 500 మంది పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని ఉపన్యాసాన్ని వీక్షించారు ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ అమ్దాపూర్ రాజేష్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర లక్ష్మీ పార్టీ మండల ఉపాధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేట విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

**- జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్**




గద్వాల ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి): సమాజంలోని అన్ని వర్గాల ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు మన సమాజంలో అంటరానితనం వంటి పలు సామాజిక రుగ్మతలు ఎక్కువగా ఉండేవని, ఎంతోమంది సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా అస్పృశ్యతను, ఇతర రుగ్మతలను రూపుమాపడం జరిగిందన్నారు. ఆనాటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నుంచి ఏటా ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. మనుషులంతా ఒక్కటే, కలిసిమెలిసి జీవించాలన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ దినోత్సవం దోహదపడుతుందని పేర్కొన్నారు. మనం ఏ హోదాలో ఉన్నప్పటికీ మన దగ్గరకు వివిధ పనుల నిమిత్తం వచ్చే పౌరులకు మన పరిధిలో అవసరమైన సేవలు అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. అనంతరం సామాజిక న్యాయ దినోత్సవం ప్రతిజ్ఞను చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, రమేష్ బాబు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లైన్‌కే నా కట్టుబాటు.. పార్టీ వీడే ప్రసక్తే లేదు

**- ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో ఆయనకే తెలియదు**
**- మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య**



గద్వాల ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య మీడియా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక నాయకత్వంపై నిప్పులు చెరిగారు. జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిని ఆమె రాజకీయ వ్యభిచారంగా అభివర్ణించారు. రాహుల్ గాంధీని, సంపత్ కుమార్‌ను అవమానించిన శక్తులపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని అన్నారు. రాష్ట్రమంతా ఒక తీరుగా ఉంటే, గద్వాలలో మాత్రం విచిత్రమైన పరిస్థితులు ఉన్నాయని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు రాష్ట్ర నేతలు మహేష్ కుమార్ గౌడ్, దామోదర్ రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌లను సైతం ఈ ప్రాంత నేతలు అవమానించారని ఆమె ఆరోపించారు. బహుజన బిడ్డను అణగదొక్కడానికి కుయుక్తులు పన్నుతున్న శక్తులపై త్వరలోనే రాష్ట్ర అధిష్టానానికి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే తీరుపై సరిత ఘాటు విమర్శలు చేశారు. ఒక్కోసారి ఒక్కో మాట మార్చే ఎమ్మెల్యే ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో కూడా తెలియని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఎవరు కాపాడారో రాష్ట్ర నాయకత్వానికి తెలుసని, త్వరలోనే అసలు నిజాలు బయటకు వస్తాయని ఆమె పేర్కొన్నారు. నేను పార్టీ వీడే ప్రసక్తే లేదని అన్నారు. తాను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ లైన్‌కు కట్టుబడి పని చేస్తున్నానని, పార్టీపై తనకు పూర్తి నమ్మకం ఉందని సరిత స్పష్టం చేశారు. నేను కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు. నాపై నమ్మకం ఉంచిన అభ్యర్థులను ఖచ్చితంగా గెలిపించుకుంటానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కుట్రలు చేసే వారికి కాలమే సమాధానం చెబుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత స్థాయి పాఠశాల పోటీలలో లిటిల్ జీనియస్‌కు అవార్డులు...



కోరుట్ల ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి) భారతదేశంలోని సుమారు 2000 పాఠశాలలకు కృత్రిమ మేధ ఆధారిత బ్రైట్ కర్యూలమ్ అందిస్తున్న బయట సంస్థ వారు దక్షిణ భారత స్థాయిలో నిర్వహించిన పోటీలలో కోరుట్ల లిటిల్ జీనియస్ హై స్కూల్ విద్యార్థులు అవార్డుల పంట పండించారు మై ఆర్ట్స్ మై స్టోరీ విభాగంలో రెండవ తరగతికి చెందిన జి శ్రీవల్లి మొదటి ర్యాంకు సాధించగా స్పార్క్ ఇట్ ఆఫ్ లో 2వ తరగతికి చెందిన జి సమన్వి రెండవ ర్యాంకు సాధించగా స్పార్క్ ఇట్ అప్ లో ఒకటవ తరగతికి చెందిన ఎస్ శ్రీకరి రెండవ స్థానం సాధించింది ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ మాట్లాడుతూ కేవలం చదువు మాత్రమే కాకుండా పిల్లల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా విద్యార్థులకు బంగారు భవితను అందించే దిశగా తమ పాఠశాల పనిచేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్రైట్ కోఆర్డినేటర్ మహేందర్ భారతి పాఠశాల ప్రధాన సలహాదారు కటుకం శంకర్ పాల్గొన్నారు అవార్డులు పొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ కే రాధాకృష్ణ కే వినోద కే సంధ్యారాణి డైరెక్టర్లు కొత్త రాజు అధ్యాపక బృందం అభినందించారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తాం...

**- 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం...**
**- శీలం జయలక్ష్మిని గెలిపించండి వార్డును మరింత అభివృద్ధి చేస్తాం...**
**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో 4వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ తెడ్డు శ్రీజ ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు అనంతరం 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శీలం జయలక్ష్మిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ద్వారా అధిక నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానన్నారు ప్రజా సమస్యలే ఎజెండాగా ముందుకు సాగుతూ వార్డులలో తాగునీరు డ్రైనేజీ వీధి దీపాల సమస్యల శాశ్వత పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామన్నారు వార్డులు సమగ్ర అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అది సాధ్యమవుతుందని కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసే పార్టీ అని కావున ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

గత పది సంవత్సరాలుగా పేద మధ్య తరగతి ప్రజలు ఎదురు చూస్తున్న ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి అందజేయడం జరిగిందని అలాగే రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఇంకా ఎవరికైనా రేషన్ కార్డులు రాని వారి ఉంటే ఎన్నికలు ముగిసాక అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా రేషన్ కార్డులు అందజేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తెడ్డు శ్రీజ విజయ్ దంపతులు 24 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శీలం జయలక్ష్మి వేణుగోపాల్ లతోపాటు ఆయా వార్డుల ప్రజలు మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవము.




ఫిబ్రవరి 04 (ధర్మసాగర్ వుదయం ప్రతినిధి): ఈ రోజున ప్రపంచంలోని అన్ని దేశాల యందు క్యాన్సర్ అవగాహన మరియు చైతన్యం కొరకు ఆరోగ్య సంస్థల ప్రచారం చేయనైనది. ఈ సంవత్సరం 2026 ఉద్దేశం– "ప్రాముఖ్యత మరియు నివారణ చిట్కాలు" అనే అంశంతో కార్యక్రమాలను నిర్వహించుచున్నారు. హనుమకొండ జిల్లా వైద్యాధికారి మరియు పిఓ–ఎన్ సి డి అదేశానుసారం ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా క్యాన్సర్ నివారణ, లక్షణాలు, స్క్రీనింగ్ పరీక్షలు, అపోహలు స్క్రీనింగ్ ఎక్కడ పొందగలరు, స్క్రీనింగ్ చికిత్సకు అందించే ఆసుపత్రిలు తదితర విషయాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్ జగదీశ్వర్ ప్రసాద్, పిడిఎంఓ. డాక్టర్ రుచిత, సూపర్వైజర్ కే. రామ్మోహనరావు, సీనియర్ అసిస్టెంట్ రాధిక, నర్సింగ్ ఆఫీసర్స్ రామేశ్వరి, మున్ని, హెల్త్ అసిస్టెంట్లు కాజా అజీముద్దీన్, విద్యాపతి, ఆయుష్ ఫార్మసిస్ట్ కే .శ్రీకాంత్, రాఘవేందర్,శాంతి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికలకు పోలింగ్ అధికారుల కేటాయింపు పూర్తి

**- జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్**




గద్వాల ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి): మునిసిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా రెండవ ర్యాండమైజేషన్ ద్వారా మున్సిపాలిటీలకు పోలింగ్ అధికారుల కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. బుధవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి రెండవ ర్యాండమైజేషన్ ఎన్నికల సాధారణ పరిశీలకులు చంద్ర శేఖర్ రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గద్వాల్, అలంపూర్, అయిజ, వడ్డేపల్లి మునిసిపాలిటీల్లో మొత్తం 77 వార్డులకు నిర్వహించనున్న ఎన్నికల కోసం 189 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించేందుకు పీఓలు --189,ఏపీఓలు --189, ఓపీఓలు -- 567 మంది చొప్పున మొత్తం 945 మంది ఎన్నికల సిబ్బందిని రెండవ ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసి, మున్సిపాలిటీలకు కేటాయించినట్లు వివరించారు. పోలింగ్ అధికారుల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటిస్తూ ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసినట్లు తెలిపారు. జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డిప్యూటీ సిఈఓ నాగేంద్రం, ఎన్నికల సిబ్బంది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మేలైన విత్తనాల తో అధిక దిగుబడులు



జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 04(వుదయం జిల్లా ప్రతినిధి): మేలైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధ్యమవుతాయని కలష్ సీడ్స్ కంపెనీ ప్రతినిధి ఏరియా మేనేజర్ రత్నాకర్ రెడ్డి అన్నారు, మహదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొరిపెల్లి సుగ్రీవరావు అనే రైతు కలష్ సీడ్స్ కంపెనీ వారి దీూా –919 టమాటో వరంగల్ చాపట మిర్చి రకము విత్తనాలు సాగు చేసిన మిరప తోటలో బుధవారం రైతు పంట ప్రదర్శన క్షేత్రం ను చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి వచ్చిన 250 మంది రైతుల సమక్షంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలష్ సీడ్స్ సాగు చేసిన రైతులు అధిక దిగుబడులు పొందుతున్నారని తెలిపారు అంతే కాక ఈ రకము విత్తనాలు అన్ని రకాల తెగుళ్ళ ను,వాతవరణ పరిస్థితుల ను తట్టుకొగలుగుతాయని దీనితో రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది అన్నారు అలాగే మార్కెట్ లో కూడా అధిక ధర పలుకుతుంది అని తెలిపారు,ఇతర రకాల విత్తనాల సాగు చేసిన రైతుల కంటే కలష్ సీడ్స్ సాగు చేసిన రైతులు అత్యధిక దిగుబడు లు పొందవచ్చని తెలిపారు అనంతరం ఈ మిర్చి రకము సాగు చేసి అధిక దిగుబడి సాధించిన రైతు కోరేపెల్లి సుగ్రీవరావు ను రైతుల సమక్షంలో సన్మానించి బహుమతి అందచేశారు.

ఈ కార్యక్రమంలో విత్తన డిస్ట్రిబ్యూటర్ రాజ మొగిలి, శంకర్,విత్తన డీలర్లు, పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు సమాన అవకాశాలు అందాలి...

**- సోషల్ జస్టిస్ డే వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి) సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోషల్ జస్టిస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేల పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు ఫిబ్రవరి 4 నాడు సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సోషల్ జస్టిస్ డే సందర్భంగా ప్రభుత్వం వివిధ సామాజిక వర్గాల అభివృద్ధికి అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు పరుస్తుందని తెలిపారు మహనీయులు పెద్దలు సూచించిన విధంగా సమసమాజ స్థాపనకు అందరు కలిసి కట్టుగా కృషి చేయాలని తెలిపారు సమాజంలో ప్రతి. ఒక్కరు రాజ్యాంగ పరంగా చట్ట పరంగా లభించే హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు సామాజిక న్యాయం ద్వారా సమానత్వం సమాన అవకాశాలు గౌరవ ప్రదమైన జీవనం సాధ్యమౌతాయని తెలిపారు అనంతరం సోషల్ జస్టిస్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు అనంతరం వివిధ పోటిల్లో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శన కళాజాత బృందం ప్రదర్శన అందరిని అలరించాయి ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు కలెక్టరేట్ సిబ్బంది పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత బి రాజ గౌడ్ బిసి వెల్ఫేర్ అధికారి జి సునీత మైనార్టీ అభివృద్ధి అధికారి చిత్రు జిల్లా ఎస్సీ ఎస్టీ అభివృద్ధి అధికారి కె రాజ్ కుమార్ జిల్లా విద్యాధికారి కె రాము వివిధ స్థాయిల జిల్లా అధికారులు కలెక్టరేట్ ఏవో హకిమ్ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుమారుగా 20 నుంచి 25 కేజీల గంజాయి స్వాధీనం.



ఖానాపురం, ఫిబ్రవరి 4 (వుదయం ప్రతినిధి):వర్షా రాష్ట్రం నుంచి వరంగల్ వైపు ఇద్దరు వ్యక్తులు టూవీలర్ వాహనంపై రెండు బ్యాగులతో వెళ్తుండగా మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ వద్ద స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా టు వీలర్ వ్యక్తులు బ్యాగులతో కనిపించడంతో వారిని ఆపి బ్యాగులు చెక్ చేయగా రెండు బ్యాగులలో సుమారుగా 20 నుంచి 25 కేజీల ఎండు గంజాయి ఉన్నట్లు తెలిసింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. జాతీయ రహదారి పక్కనే మండల రెవెన్యూ శాఖ అధికారి సమక్షంలో గంజాయి ఎన్ని కేజీలు ఉన్నట్లు లెక్కిస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా స్థానిక ఎస్ఐ గంజాయి నిర్మూలించడంలో గంజాయి స్మగ్లర్ల గుండెల్లో నిద్రపోతున్నట్లు ఉందని మండల స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

# గీత కార్మికుడికి తీవ్రగాయలు



కాజీపేట, ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి) : హన్మకొండ జిల్లా కేద్రంలోని కాజీపేట మండలం ఈ ఘటన చోటు చేసుకుంది. భట్టుపల్లి కి చెందిన పూజారి రవి, తండ్రి రాంనారాయణ(52) తాటి గీత వృత్తి నిర్వహిస్తు జీవనాన్ని సాగిస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్న గీత కార్మికుడు బుధవారం ఉదయం తాటిచెట్టు ఎక్కి కల్లు గిస్తుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి జారివడి గాయాల పాలయ్యాడు. బాధితుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం అమ్మవారిపేట లో ఉన్న తాటిచెట్టు ఎక్కి కల్లు గిస్తున్న సమయంలో కాలుజారి కిందపడటంతో బాధితుడు రవి కు రెండు కాళ్ళు రెండు చోట్ల విరిగి కాలు ఎముకలు బయటికి వచ్చి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే గాయపడిన గిత కార్మికుడి ని హన్మకొండ లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన పూజారి రవి రెండు కాళ్ళు పూర్తిగా విరగడంతో అతడి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటుంది. ప్రభుత్వం బాధిత గీత కార్మికుడిని ఆదుకుని అతడి కుటుంబానికి అండగా నిలవాలని గౌడ సంఘం మరియు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. అలాగే గీత కార్మికులకు భద్రతా చర్యలు, రక్షణ పరికరాలు కల్పించాలని పలువురు గీత కార్మికులు, స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# 11వ వార్డు ప్రగతే నా లక్ష్యం: కాంగ్రెస్ అభ్యర్థి వడ్నాల శ్రీనివాస్

**మంతిని, వుదయం**



మంతిని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వడ్నాల శ్రీనివాస్ తన ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. వార్డు సమగ్ర అభివృద్ధే తన ధ్యేయం అంటూ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్ల ఆశీర్వాదం కోరారు.వార్డులోని ప్రతి గల్లీ, ప్రతి కాలనీ తిరుగుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్న శ్రీనివాస్, హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజల నుంచి లభిస్తున్న స్పందన తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.శ్రీధర్ బాబు నాయకత్వంలో 11వ వార్డుకు మహర్దశఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమర్థవంతమైన నాయకత్వం, పూర్తి సహకారంతో 11వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి అండతో ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు.మౌలిక సదుపాయాలకు పెద్దపీటవార్డులో పారిశుధ్య వ్యవస్థను బలోపేతం చేయడం, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం, నిరంతర తాగునీటి సరఫరా, సిమెంట్ రోడ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తానని ఆయన తెలిపారు."వార్డు ప్రజలకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. సమస్య ఏదైనా తక్షణమే స్పందిస్తాను. మంత్రి శ్రీధర్ బాబు గారి మార్గదర్శకత్వంలో 11వ వార్డును మున్సిపాలిటీ లోనే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాను" అని స్పష్టం చేశారు.ప్రజల మద్దతుతో ఘన విజయం ఖాయంకాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుస్తున్నాయని, అదే తన విజయానికి బాట వేస్తుందని శ్రీనివాస్ అన్నారు. యువత, మహిళలు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజల నుంచి తనకు లభిస్తున్న ఆదరణే తన బలమని, భారీ మెజార్టీతో గెలుపు ఖాయమనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ రచ్చపల్లి సర్పంచ్ కనవేన స్వప్న శ్రీనివాస్

**మంథని, వుదయం**




విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తోందని రచ్చపల్లి సర్పంచ్ కనవేన స్వప్న శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంథని మండలం రచ్చపల్లి ఓల్డ్ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన యూనిఫాంలు, షూలు, మరియు బెల్టులను ఆమె స్వయంగా పంపిణీ చేశారు. సర్కారు బడుల్లో చదువుకునే చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు, వారి ఆహార్యం బాగుండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా యూనిఫాంలు, ఇతర పరికరాలను అందిస్తోందని సర్పంచ్ పేర్కొన్నారు. కొత్త యూనిఫాంలు, షూలు అందడంతో చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ చొరవ పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (HM) హేమలత, సిఆర్పి సుప్రజా, ప్రీ-ప్రైమరీ నిర్వాహకులు సాయి ప్రసన్న, సుమలత, మమత మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీ గుర్తుతో ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి 'ఇనుముల విజేత సతీష్'

**మంథని, వుదయం:**



స్థానిక మున్సిపల్ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచిన ఇనుముల విజేత సతీష్ తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి వీధి, ప్రతి గడపను సందర్శిస్తూ ఓటర్లను నేరుగా కలుసుకుంటూ ఆమె ముందుకు సాగుతున్నారు. ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటూ, వారి సమస్యలకు పరిష్కారం చూపుతానని హామీ ఇస్తుండటంతో విజేత సతీష్ ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది. ప్రజా మద్దతే నా బలంబుధవారం జరిగిన ఇంటింటి ప్రచారంలో భాగంగా ఇనుముల విజేత సతీష్ తన మద్దతుదారులతో కలిసి ఓటర్ల ఆశీర్వాదం కోరారు. తనకు కేటాయించిన 'ఏసీ' (Air Conditioner) గుర్తును ప్రజలకు వివరిస్తూ, సామాన్యుల సమస్యలే తన ప్రధాన అజెండా అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ పనిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ప్రచార విశేషాలు: ముమ్మరంగా ఇంటింటి ప్రచారం: ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ, ఓటర్లతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ తన ప్రణాళికలను వివరిస్తున్నారు. మహిళల అండ: ఈ ప్రచారంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేత సతీష్ కు ఘనస్వాగతం పలుకుతూ మద్దతు తెలుపుతున్నారు.

★ అభివృద్ధే లక్ష్యం: డ్రైనేజీ వ్యవస్థ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, మరియు రహదారుల అభివృద్ధి వంటి మౌలిక వసతుల కల్పనే తన మొదటి ప్రాధాన్యత అని ఆమె స్పష్టం చేశారు. ఉత్కంఠగా మారుతున్న ఎన్నికల బరి ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులకు దీటుగా స్వతంత్ర అభ్యర్థిగా ఇనుముల విజయ సతీష్ ప్రచారం సాగిస్తుండటంతో మంథనిలో ఎన్నికల వాతావరణం మరింత ఉత్కంఠగా మారింది. ప్రజల నుంచి లభిస్తున్న అపూర్వ స్పందన చూస్తుంటే తన విజయం తథ్యమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# ధర్మపురిలో గులాబీ గర్జన.. కొప్పుల ఈశ్వర్ హోరుతో బీఆర్ఎస్ దూకుడు

**ధర్మపురి, వుదయం:**



ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ దూకుడు రోజురోజుకూ పెరుగుతోంది. ప్రచార రంగంలోకి దిగిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గులాబీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు. 6వ వార్డు లక్ష్మీ నరసింహ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కొప్పుల బీఆర్ఎస్ అభ్యర్థి మామిడి శివసాయికి ఓటు వేయాలని ప్రజలను కోరారు.గతంలో అమలైన సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల్లోనూ సానుకూల స్పందన స్పష్టంగా కనిపించిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.అదేవి ధంగా 10వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సంగి సత్తెమ్మ తరపున కూడా కొప్పుల ఈశ్వర్ విస్తృత ప్రచారం నిర్వహించారు. మహిళా అభ్యర్థికి ఊహించని స్థాయిలో ఆదరణ లభిస్తోందని నేతలు పేర్కొన్నారు. మహిళల నుంచి వస్తున్న మద్దతు గులాబీకి బలం గా మారుతోందని రాజకీయ వర్గా ల్లో చర్చ సాగుతోంది.కొప్పుల ఈశ్వర్ హోరుతో లక్ష్మీ నరసింహ కాలనీతో పాటు 10వ వార్డులో రాజకీయ వేడి పెరిగింది.బీఆర్ ఎస్ శ్రేణులు ఫుల్ జోష్‌లో ముందుకెళ్తుండగా ప్రత్యర్థి పార్టీల్లో గుబులు మొదలైంది.ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపాలి టీ ఎన్నికల ఇంచార్జి రఘువీర్ సింగ్,మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్, సంగి శేఖర్, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన చిట్టి దేవేందర్ రెడ్డి

**వుదయం న్యూస్ కొండపాక**



మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన చిట్యాల నర్సిములు మంగళవారం రోజు ద్విచక్ర వాహనం పైన గజ్వేల్ కి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వీరి బైక్ ను లారీ వెనకాల నుండి ఢీ కొనగా నర్సిములు తీవ్ర గాయాలకు గురై మృతి చెందారు. విషయం తెలుకున్న డీసీసీబీ మాజీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి బుధవారం రోజు దుద్దెడలోని మృతుని ఇంటికి చేరుకొని నర్సిములు కుటుంభం సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

# ఉదరత స్వభావం చాటుకున్న సీనియర్ నాయకులు పొట్ల శ్రీకాంత్ నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం

**మంథని, వుదయం**




మంథని మండలం మల్లారం గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొట్ల శ్రీకాంత్ నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం అందజేసి ఉదరత స్వభావం చాటుకున్నారు. మంథని మండలం మల్లారం గ్రామానికి చెందిన దూడపాక అక్షర అరెందా జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నది. అక్షర హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన సందర్భంగా మల్లారం గ్రామ సీనియర్ నాయకులు పొట్ల శ్రీకాంత్ విద్యార్థిని అక్షరకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్య జీవితంలో ఉన్నత స్థాయికి చేర్చుతుందని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించారు. చదువుకునే వారికోసం సాయం చేయడానికి ఎల్లప్పుడు ముందు ఉంటారని తెలిపారు. పొట్ల శ్రీకాంత్ స్వయంగా విద్యార్థిని అక్షరకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ నరసింహారావు, డీలర్ రాజేందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థికి అవార్డు




**మంథని, వుదయం**

సుచిన్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్షలో స్టేట్ ఐదవ ర్యాంకు సాధించిన కృష్ణవేణి విద్యార్థి సాయి స్కందకు సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డు లభించింది. ఇటీవలే హైదరాబాదు రవీంద్ర భారతిలో నిర్వహించిన మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్షలు స్టేట్ ఐదవ ర్యాంకును సాయి స్కంద సాధించారు. ఘంటా శ్రీనివాసరావు, చింతమనేని ప్రభాకర్ రావు, సినీ ప్రముఖులు శ్రీకాంత్, శివాజీ రాజా, సుచిర్ ఇండియా గ్రూపు వ్యవస్థాపకులు కిరణ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, డైరెక్టర్లు సుదర్శన్ రెడ్డి, జాఫర్ హుస్సేన్, నరేష్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

# క్యాన్సర్ పై అవగాహన సదస్సు




**మంథని, వుదయం**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో బుధవారం వరల్డ్ క్యాన్సర్ డే ని పురస్కరించుకొని నిర్వహించిన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ చాట్ల పరిషయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో క్యాన్సర్ ఒక మహమ్మారిలా విజృంభిస్తుందని విద్యార్థులందరూ దీని పట్ల సరైన అవగాహన పెంపొందించుకొని క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. జంతు శాస్త్ర అధ్యాపకులు దుర్గం కృష్ణ మాట్లాడుతూ క్యాన్సర్ అనే వ్యాధి అనేది ప్రధానంగా జెనెటిక్ వల్ల గాని లేదా ఆహారపు అలవాట్ల వల్ల గాని వచ్చే అవకాశాలు ఉన్నాయని పొగాకు, గుట్కా మరియు ఆల్కహాల్ కు దూరంగా ఉండాలని తెలిపారు. స్త్రీ , పురుషులలో వచ్చే వివిధ రకాల క్యాన్సర్ రకాలను, వాటి నిర్ధారణ పరీక్షలను గురించి వివరిస్తూ వాటి పట్ల అప్రమత్తతో మెలగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ కృష్ణ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ , అధ్యాపకులు అమర్నాథ్ , ముకుందం, ఫర్జానా, మానస, శేఖర్, శ్రీధర్, బోధనేతర సిబ్బంది శ్రీనివాస్, రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా బిజెపి అభ్యర్థి బోయిని నారాయణ


**మంథని, వుదయం**



మంథని మున్సిపల్ ఎన్నికల రణక్షేత్రంలో 5వ వార్డు బీజేపీ అభ్యర్థి బోయిని నారాయణ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బుధవారం వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డు ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే, 5వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ప్రజా సమస్యలే అజెండాగా ముందుకు సాగుతూవార్డులో ఏళ్లుగా పేరుకుపోయిన తాగునీరు, డ్రైనేజీ , వీధి దీపాల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తానని నారాయణ భరోసా ఇచ్చారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా సేవ చేస్తానని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ, వార్డు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.బీజేపీ అభ్యర్థిగా కమలం గుర్తుపై ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు, స్థానిక సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తానని వెల్లడించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 11వ వార్డు అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం.. ప్రచారంలో దూసుకుపోతున్న పుప్పాల తిరుపతి

**మంథని, వుదయం**



తనను వార్డు కౌన్సిల్ గా గెలిపిస్తే అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని బిఆర్ఎస్ పార్టీ 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పుప్పాల తిరుపతి అన్నారు. బుధవారం ఆయన 11వ వార్డులో ప్రతి ఇంటికి వెళ్తూ ప్రచారంలో పోతున్నారు. వార్డులో పుప్పాల తిరుపతికి వార్డు ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఆశీర్వదిస్తున్నారు గతంలో తాము మంథని గ్రామపంచాయతీలో ఉప సర్పంచ్ గా చేసిన అనుభవం మా కుటుంబానికి ఉందని ప్రస్తుతం ప్రజలు ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే మరోసారి సేవ చేసి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**మంథని, వుదయం**

## స్వచ్ఛ సెహర్ జోడీ భారత్ మిషన్ ప్రాజెక్టు హెడ్ యశశ్రీ రెడ్డి

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సెహర్ జోడీ భారత్ మిషన్ ప్రాజెక్టు హెడ్ యశశ్రీ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)లో తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతోని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని ఆమె తెలిపారు. తడి చెత్త పొడి చెత్త వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని ఆమె సూచించారు. ఇంటింటికి కంపోస్ట్ ఎరువు తయారీ ఏర్పాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. పొడి చెత్తను ఎట్టి పరిస్థితుల్లో కాల్చడం చేయకూడదని ఆమె వివరించారు. చెత్తను కాల్చడం ద్వారా కాలుష్యం దెబ్బతింటుందని, చెడు వాయువులు వ్యాప్తి చెందుతాయని ఆమె పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సమాజం శుభ్రంగా ఉంటుందని, అందరూ కలిసికట్టుగా ముందుకు వస్తేనే సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. విద్యార్థి దశ నుండే చెత్తను మేనేజ్మెంట్ చేయడం నేర్చుకోవాలని ఆమె సూచించారు. చెత్తను మేనేజ్మెంట్ చేయడం ద్వారా అనేక రకమైన రోగాల నుండి రక్షించుకోవచ్చు అని ఆమె వివరించారు. స్వచ్ఛ సెహర్ జోడీ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంథని మున్సిపల్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులతో ప్రాజెక్టు టీం సమావేశం అయ్యారు. పారిశుద్ధ్య కార్మికులకు పలు రకాల సూచనలు ఆమె చేశారు. ఇటువంటి కార్యక్రమానికి సహకరించినందుకు మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి, మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నవీన్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రవి, స్వచ్ఛ భారత్ సెహర్ జోడీ ఐఇసి ఎక్స్పర్ట్ అఖిల్, ఎల్ డబ్ల్యూ ఎం ఎక్స్పర్ట్ రజనీకాంత్ ప్రసాద్, గురుకుల పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల నిర్వహణలో నిర్లక్ష్యం సహించబోమన్న కమిషనర్

**వుదయం, సిద్దిపేట:**



పట్టణంలో కమిషనర్ అశ్రిత్ కుమార్ ఆకస్మిక తనిఖీలుపార్కుల నిర్వహణ, పన్ను వసూళ్లు, రోడ్డు పనులపై కఠిన ఆదేశాలుపట్టణ కమిషనర్ అశ్రిత్ కుమార్ ఉదయం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి అభివృద్ధి పనులు, పార్కుల నిర్వహణ, పన్ను వసూళ్లు, మౌలిక సదుపాయాలపై క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించారు.మొదటగా 40వ వార్డులోని గాంధీ పార్కును కమిషనర్ ఆకస్మికంగా పరిశీలించారు. పార్కులో రాలిపోయిన ఎండుటాకులను కుప్పగా ఉడ్చి సేంద్రియ ఎరువు కేంద్రాలకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే పార్కులోని వాటర్ ఫౌంటెన్ మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పచ్చని గడ్డి, మొక్కలకు ప్రతిరోజూ తప్పనిసరిగా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.అనంతరం పురపాలక సంఘ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల హాజరును ఉదయం 8 గంటలకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డుల్లో పర్యటిస్తూ ఇంటి పన్ను, నీటి పన్ను బకాయిలు ఉన్నవారిని గుర్తించి అపరాధ రుసుము పడకముందే పన్నులు వసూలు చేయాలని సూచించారు. మార్చి నెల ముగింపు నాటికి 100 శాతం పన్ను వసూలు లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఉన్న మున్సిపల్ సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారం చేయాలని పేర్కొన్నారు.43వ వార్డులోని ప్రభుత్వ మహిళా పాఠశాల వద్ద సీసీ రోడ్డు అవసరాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మహిళా ప్రభుత్వ కళాశాల గ్రౌండ్‌లోకి వాహనాలు రాకుండా నిషేధించాలని, వాహనాల రాకపోకల వల్ల సింథటిక్ లేయర్ దెబ్బతింటుందని తెలిపారు. వాహనాలను గేటు బయటే నిలిపివేయాలని సూచించారు. మార్నింగ్ వాకర్లతో మాట్లాడి గ్రౌండ్‌లో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.తదుపరి 36వ వార్డులోని నెహ్రూ పార్కును పరిశీలించి, గులాబీ మొక్కలకు తెగుళ్లు రాకుండా రసాయనాలు పిచికారీ చేయాలని ఆదేశించారు. పార్కులోని ఓపెన్ జిమ్‌ను పరిశీలించిన అనంతరం, తన వెంట ఉన్న సిబ్బందితో కలిసి స్వయంగా వ్యాయామం చేసి వారిలో ఉత్సాహం నింపారు.20వ వార్డులో జరుగుతున్న నూతన సీసీ రోడ్లు, రోడ్డు ప్యాచ్ వర్క్‌లను పరిశీలించి పనుల్లో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. నూతన రోడ్డు నిర్మాణ సమయంలో మురికి కాలువలపై ఉన్న కల్వర్టుల ఎత్తును పెంచాలని ఆదేశించారు. 18వ వార్డులో నీటి సమస్యపై మహిళలు మంగళవారం కార్యాలయంలో ఫిర్యాదు చేయగా, సంబంధిత ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. వెంటనే పైప్‌లైన్ పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట కౌన్సిలర్ రియాజుద్దీన్, పయ్యావుల ఎల్లం, శ్రీనివాస్ (మేనేజర్) తదితరులు పాల్గొన్నారు.


# ఉదరత స్వభావం చాటుకున్న సీనియర్ నాయకులు పొట్ల శ్రీకాంత్ నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం


**మంథని, వుదయం**



మంథని మండలం మల్లారం గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొట్ల శ్రీకాంత్ నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం అందజేసి ఉదరత స్వభావం చాటుకున్నారు. మంథని మండలం మల్లారం గ్రామానికి చెందిన దూడపాక అక్షర అరెందా జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నది. అక్షర హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన సందర్భంగా మల్లారం గ్రామ సీనియర్ నాయకులు పొట్ల శ్రీకాంత్ విద్యార్థిని అక్షరకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య జీవితంలో ఉన్నత స్థాయికి చేర్చుతుందని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించారు. చదువుకునే వారికోసం సాయం చేయడానికి ఎల్లప్పుడు ముందు ఉంటారని తెలిపారు. పొట్ల శ్రీకాంత్ స్వయంగా విద్యార్థిని అక్షరకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ నరసింహారావు, డీలర్ రాజేందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# నిరుపేదలకు గూడు కల్పించడమే ఇందిరమ్మ రాజ్యం - తప్పేట శంకర్

**వుదయం, సిద్దిపేట:**




నంగునూరు మండలం: బద్దిపడగ.నిరుపేదలకు సొంత గూడు నిర్మించి నిజమైన ఇందిరమ్మ రాజ్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పేట శంకర్ అన్నారు.నంగునూరు మండల పరిధిలోని బద్దిపడగ గ్రామంలో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను బుధవారం గ్రామ సర్పంచ్ మంద లక్ష్మి తో కలిసి లబ్ధిదారులకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా తప్పేట శంకర్ మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వాలు కూడా గూడులేని నిరుపేదల సమస్యలను సరిగా పట్టించుకోలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇందిరమ్మ రాజ్యం కింద గూడులేని నిరుపేదలకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల వ్యయంతో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు.ఇలాంటి సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేపాక లలిత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.